క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మునగపాక: పాటిపల్లి మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓసీ, బీసీ, ఈబీసీలకు రూ.200 ఎస్సీ, ఎస్టీలకు రూ.150 వంతున రుసుం చెల్లించాల్సి ఉందన్నారు. మరిన్ని వివరాలకు స్కూల్లో సంప్రదించాలని తెలిపారు.

నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

నక్కపల్లి: నాటు సారా తయారు చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయనవేంపాడు, నెల్లిపూడి, గునిపూడి, బంగారయ్యపేట తదితర గ్రామాల్లో నవోదయం-2లో నాటు సారా తయారీపై అవగాహ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కేసుల్లో శిక్ష పడిన వారికి రూ. లక్ష జరిమానా, ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూక రత్నం, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, అప్పలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

నక్కపల్లి: మండలంలో పెదబోదిగల్లం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. సర్పంచ్ మున్నీసా, హెచ్ఎం చోడిశెట్టి సత్యనారాయణలు విద్యార్థులకు ప్లాంక్‌లు, పెన్నుల వంటి సామగ్రి అందజేశారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయుల శ్రమకు తగిన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచార్యులు, కుమారి, ఫల్గుణరావు, చిన్నారావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మునగపాక: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మూలపేటలో గంగాలమ్మ తల్లి గుడి వరకు దారి పొడవునా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. భీశెట్టి నాగేశ్వరరావు, యల్లపు రాజేశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవింద, యల్లపు నాయుడు, వీరునాయుడు, వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన విద్యనందించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో అప్పారావు

ఎస్.రాయవరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యనభ్యసించాలని ఇన్‌చార్జి డీఈవో పి.అప్పారావు అన్నారు. ధర్మవరం అగ్రహారం పాఠశాలలో బుధవారం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులు నిత్యం సాధన చేసి విద్యను బోధించాలని, సబ్జెక్టుల్లో సందేహాలు ఉంటే ముందుగా తెలుసుకుని విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గారా ప్రకాశరావు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

మునగపాక: మునగపాక దళితవాడలో ఈ నెల 13 నుంచి 15 వరకు జరగనున్న సీతారాముల ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని శ్రీధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. భక్తుల సహకారంతో మూడు రోజుల పాటు ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. 15వ తేదీన ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, కోనపల్లి రామ్మోహనరావు, కరణం గణేష్, బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



పాయకరావుపేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిక్కాల రామారావు తదితరులు



కోటవురట్లలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు శ్రీను, పార్టీ నాయకులు



సారిపల్లి పాలెం వద్ద జెండా ఎగరేస్తున్న నర్సింహమూర్తి



గోకులపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే..

వాడవాడలా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

ఉత్సవాల్లో తలమునకలైన పార్టీ శ్రేణులు

పాయకరావుపేట: వైఎస్సార్‌సీపీ ప్రజల్లోంచి పుట్టిన పార్టీ అని మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. పట్టణంలోని వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నేరవేర్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా పబ్బం గడుపుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లంక సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోడ కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, సర్పంచ్ పన్నీరు బాబ్జి, బీసీ సెల్ నాయకులు కేశనకుర్తి సత్తిబాబు, దోమాడ సుందర్రావు, రామాల శ్రీను, నెలపర్తి నాగరాజు, పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి కొంకిపూడి రామకృష్ణ, తూము రమణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: పదిహేనేళ్లుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న పార్టీ ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమేనని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం నక్కపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, సర్పంచ్‌లు తళ్ల భార్గవ్, సురేష్ వర్మ, పి వెంకటేష్, వెదుళ్ల రమణ, ఎంపీటీసీ సభ్యులు గొర్ల గోవిందు, తిరుపతిరావు, బీసీ విభాగం జిల్లా నాయకుడు ఎల్లేటి సత్తిబాబు, సీనియర్ నాయకులు మనబాల తాతారావు, అల్లాడకొండ, ముద్దా శ్రీను, నూకరాజుశర్మ తదితరులు పాల్గొన్నారు. సారిపల్లి పాలెం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సర్పంచ్‌లు మునలయ్య, ఎంపీటీసీ సభ్యుడు దేవుళ్ల, అల్లు రమణ, బాబూరావు, నాగ అప్పలరాజు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగరేస్తున్న రామకృష్ణ



మునగపాకలో కేక్ కట్ చేస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ తదితరులు

రెపరెపలాడిన పార్టీ జెండా..

కోటవురట్ల: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు సిద్ధాబత్తుల ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, యల్లపు కుమారరాజా, ఆర్ఎస్ సత్యనారాయణ రాజు, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, వి.రాంబాబు, సర్పంచులు బి.అనిల్‌కుమార్, కె.వరహాలబాబు, కె.శివకుమార్, సోషల్ మీడియా కన్వీనర్లు చామంతుల శ్రీనివాసు, కొల్లు గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ గవ్వా రాధాకృష్ణ పాల్గొన్నారు.

మునగపాకలో పార్టీ జెండా ఆవిష్కరణ..

మునగపాక: పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సీనియర్ నేతలు మళ్ల సంజీవరావు, భీముని వెంకటేశ్వరరావు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలోని మహానేత రాజన్న విగ్రహానికి ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ నివాళులు అర్పించారు. దాసరి అప్పారావు, పాలిమేర గణేష్, ఈత బాబూరావు, కాండ్రేగుల జగన్, దొడ్డి బుజ్జి, ఆడారి కాశీబాబు, భీశెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, శీరా రమణమ్మ, పిన్నమరాజు రవీంద్రరాజు, నాగేశ్వరరావు, పిట్టా మంగారెడ్డి, మద్దాల వీరునాయుడు, రాయి బుజ్జి, చదరం అప్పలనాయుడు, గుంట్ల అప్పారావు, రామజోగినాయుడు పాల్గొన్నారు.

సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా..

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర పాల్గొన్నారు. సంక్షేమమే వైఎస్సార్సీపీ అజెండా అని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్త, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు (యూటీఆర్), పడాల శ్రీను, పిట్టా సత్తిబాబు, దుంగా అచ్యుతరావు, కొఠారు కొండబాబు, పిల్లా త్రినాథ్, మైచర్ల కిరణ్, ఈరిగిల గణేష్, చిన్న శ్రీను, రాపేటి సంతోష్, కో ఆప్షన్ సభ్యుడు దూది నరసింహమూర్తి, సర్పంచ్‌లు మర్రి రాజు, వర్రే గాంధీ, ఉప్పులూరి కిరణ్, ఎంపీటీసీ సభ్యుడు సిద్దా నూకేశ్వరరావు, కోడిగుడ్డు రమణ, యల్లపు శ్రీరాములు, మడుగుల సత్యనారాయణ, యల్లపు శ్రీరాములు, ఈరిగిల చంటి, వియ్యపు గోపి, వేల్పుల శేఖర్ బాబు, మోహన్, వర్మ, రాము పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. అచ్యుతాపురం కూడలిలో దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ కోన సంధ్యా బుజ్జి, జెడ్పీటీసీ సభ్యుడు లాలం రాంబాబు, కో–ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, మారిశెట్టి సూర్యనారాయణ, చేపల శ్రీరాములు, వాసుపల్లి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు లాలం శ్రీను, జువ్వల నాయుడు, సర్పంచ్‌లు కూండ్రపు విమలా నాయుడు, పంచదార్ల పైడిరాజు, కూండ్రపు సత్యారావు, రాజాన నాయుడుబాబు, గంగిరెడ్డి రాము, కొమ్మోజు ఈశ్వర్రావు, ఉమ్మిడి జగన్, కారుకుండి గంగులీ, బలిరెడ్డి శ్రీను, చోడిపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.



రాంబిల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

పేదలకు జీవనాడి.. వైఎస్సార్‌సీపీ..

ఎస్.రాయవరం: పేదలకు జీవనాడిలా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అద్దేపల్లి బొజ్జన్న అన్నారు. గోకులపాడులో బుధవారం జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగంబోయిన శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అద్దేపల్లి నూకునాయుడు, స్థానిక నాయకులు, రమణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

యువత పోరుకు తరలి వెళ్లిన నాయకులు..

విద్యార్థుల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ చేపట్టి యువత పోరుకు మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కమిటీ మెంబర్ కొణతాల శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, బొండా దివాణం, మధువర్మ, సర్పంచ్‌లు దూళి శ్రీనుబాబు, చోడిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

రాంబిల్లి (అచ్యుతాపురం): వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావం బుధవారం రాంబిల్లిలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కిశోర్ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి పార్టీ ఆవిర్భావ వేడుకలకు హాజరైన నాయకులు



అచ్యుతాపురం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దేశంశెట్టి శంకర్రావు



అనకాపల్లి తరలి వెళ్లిన ఎస్.రాయవరం నాయకులతో కరణం ధర్మశ్రీ

చెత్త తరలించారు..

సాక్షి ఎఫెక్ట్..

కోటవురట్ల: పల్లెల్లో తిష్టవేసిన అపారిశుద్ధ్యంపై 'ఎక్కడి చెత్త అక్కడే'శీర్షికన సాక్షి దినపత్రికలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. పి.కె.పల్లిలో రహదారుల వెంబడి చెత్త పేరుకుపోవడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ కథనం వెలువడడంతో కార్యదర్శి శ్రీను చర్యలు చేపట్టారు. బుధవారం గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించి పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా సంపద కేంద్రాలకు తరలించారు. సర్పంచ్ అప్పన్న పర్యవేక్షించారు. అధికారుల చర్యతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



పి.కె.పల్లిలో చెత్తను ట్రాక్టర్‌లో లోడింగ్ చేస్తున్న దృశ్యం

చట్టాలపై అవగాహన అవసరం

ఎస్.రాయవరం: చిన్నపిల్లలు, మహిళలపై జరుగుతున్న దాడుల నియంత్రణకు పోక్సో వంటి బలమైన చట్టాలు అమల్లో ఉన్నాయని యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ్ అన్నారు. అడ్డురోడ్డు శ్రీప్రజ్ఞా డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాయశాస్త్ర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి బార్ అసోసియన్ ప్రెసిడెంట్ దూళి నూకరాజు, వైస్ ప్రెసిడెంట్ పీవీ రమణ, అడ్డురోడ్డు సీఐ రామకృష్ణ, ఎస్ఐ విభీషణరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.హరిశంకర్రావు, లోక్‌అదాల్ మెంబర్ ఏజీపీ డి. వెంకట్రావు, లాయర్ టి.నూకరాజు, ప్రజ్ఞా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలి

మునగపాక: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంఈవో–1 వేణుగోపాలరావు అన్నారు. మునగపాక, గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూళ్లలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఎంఈవో–2 బుద్ధ శివనాయుడు, హెచ్ఎంలు జయలక్ష్మి, శ్రీనివాసరావు, శంకరరావు, సోమయాజులు, ఆర్పీలు రామకృష్ణ, లక్కునాయుడు, విజయవాణి, అప్పలరెడ్డి, ఎంవై రాము, సీఆర్పీలు లక్ష్మీనారాయణ, అచ్యుత కృష్ణ, సత్తిబాబు, గోవింద, నూకేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

పాయకరావుపేట: మండలంలో గల మంగవరం, పెంటకోట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పి.ఆదినారాయణ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర సందర్శన, రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీ ఫార్మర్ రిజిస్టరీ పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతు ధర్పై ధాన్యం అమ్ముకోవాలని ఆదినారాయణ తెలిపారు. పట్టణంలో మండల రైతు సోదరులు సమీప రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి త్వరితగతిని ఏపీ ఫార్మర్ రిజిస్టరీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సాధన, ఎంపీఈవో పి.సతీష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

పాయకరావుపేట: బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ చట్ట విరుద్ధమని విలేజ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధి డి.లోవరాజు అన్నారు. సత్యవరం గ్రామంలో 11 మంది సభ్యులతో ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పేద విద్యార్థినులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలు, పథకాల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినుల తల్లిదండ్రులు సమస్యలు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకిలేటి రాము పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆయుష్మాన్‌భవ సర్వే

పాయకరావుపేట: మండలంలో గల ఆయా గ్రామాల్లో ఆయుష్మాన్ భవ సర్వే నిర్వహిస్తున్నట్లు ఈవోఆర్డీ సీహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పాల్తేరులో సర్వే జరిగిందన్నారు. అదే విధంగా చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. వాటిని అభివృద్ధి చేయాలని ఆయా గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ గ్రామంగా ఆర్.కొత్తూరు

పాయకరావుపేట: పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏపీసీఎన్ఎఫ్‌పై మండల స్థాయిలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్.కొత్తూరు గ్రామాన్ని ఏపీసీఎన్ఎఫ్ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ గ్రామాన్ని 100 శాతం ప్రకృతి వ్యవసాయ కేంద్రంగా మార్చాలన్నది ముఖ్య ఉద్దేశ్యంగా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో వెలుగు, జెడ్పీబీఎన్ఎఫ్, వ్యవసాయ శాఖల అధికారులు ఏపీఎం దేవతా రెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ డిస్ట్రిక్ ఇన్‌చార్జి కె.గోవిందు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నక్కపల్లి: మండల పరిధిలో అందరు ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో కుంచం నరేష్ అన్నారు. బుధవారం ఆయన చినదొడ్డిగల్లు హైస్కూల్లో జరిగిన శిక్షణ తరగతులను ప్రారంభించారు. నక్కపల్లి, చినదొడ్డిగల్లు, వేంపాడు పాఠశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఐఎఫ్‌పీ ప్యానల్ ద్వారావీడియోలను వీక్షించాలన్నారు. హెచ్ఎం కవిత, పరిశీలకులు సత్యారావు రీసోర్స్‌పర్సన్ ఎన్‌వీఎస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

బైకు ఢీకొని వ్యక్తి మృతి

ఎస్.రాయవరం: పెనుగొల్లు సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బైకు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందినట్టు ఎస్ఐ విభీషణరావు బుధవారం తెలిపారు. పెనుగొల్లు గ్రామానికి చెందిన చందక రాము (58) నక్కపల్లి నుంచి స్వగ్రామానికి వస్తుండగా పెనుగొల్లు సమీపంలో మలుపు తిరుగుతుండగా వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన బైకు ఢీకొట్టడంతో రాము అక్కడికక్కడే మృతి చెందాదన్నారు. బైకుపై వస్తున్న కొవిరి కార్తిక్, కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాన్నారు. వీరు అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన వారని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

డ్రైవర్, క్లీనర్‌కు తప్పిన ప్రాణాపాయం

యలమంచిలి రూరల్: యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొక్కిరాపల్లి హైవే కూడలి వద్ద బుధవారం లారీ బోల్తా పడిన ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్లకు తృటిలో ప్రమాదం తప్పింది. అనకాపల్లి నుంచి తుని వైపు వస్తున్న లారీ కొక్కిరాపల్లి కూడలి దాటిన తర్వాత అదుపు తప్పి హైవే పక్కనున్న కాల్వలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో లారీ కేబిన్‌లో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లు బయటకు రాలేక చిక్కుకుపోయారు. స్థానికులు లారీలో చిక్కుకున్న డ్రైవర్, క్లీనర్లను అద్దాలు పగులగొట్టి బయటకు తీశారు. దీంతో వారిద్దరికీ ప్రాణాపాయం తప్పింది. అధికలోడుతో పాటు లారీని నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

వైద్య సేవలపై విచారణ

అచ్యుతాపురం రూరల్ : అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ కె.చంద్ర శేఖర్ దేవ్ విచారణ చేపట్టారు. సకాలంలో గర్భిణులు, పిల్లలకు అందాల్సిన టీకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మందులు సరైన ఉష్ణోగ్రతలో నిలవ చేయడాన్ని పరిశీలించారు. పలు అంశాలపై తనిఖీలు నిర్వహించారు. పిల్లలకు సక్రమంగా వ్యాక్సిన్లు అందుతున్నాయా అని కొందరి ఇళ్లకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు.

2 లీటర్ల సారా స్వాధీనం

పాయకరావుపేట: మండలంలో గల గుంటపల్లిలో దాడులు నిర్వహించగా 2 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. సారాను ఒక మహిళ వద్ద గుర్తించి, స్వాధీనం చేసుకున్నామన్నారు. మహిళను యలమంచిలి కోర్టుకు తరలించగా, రిమాండ్ నిమిత్తం సబ్ జైలుకు పంపినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.